ప్రజాశక్తి

శుక్రవారం 20 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







ఒంగోలులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

'అమిత్‌షా'ను బర్తరఫ్ చేయాలి

- పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలి
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు బి.రఘురామ్, కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవన్నారు. పార్లమెంట్ సాక్షిగా బహిరంగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించడం రాజ్యాంగాన్ని, దేశభక్తులను, మహనీయులను అవమానించడమేనన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఎన్నికైన వ్యక్తి రాజ్యాంగ నిర్మాతను కించపరచడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్ష పోవాలని, సామాజిక ▶ 2లో

భూ సమస్యలకు
పరిష్కారం దొరికేనా.?

- రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటికే 8,275 అర్జీలు
- అక్కడక్కడా స్వల్పంగానే పరిష్కరించిన అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

భూసమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు కుప్పలుతెప్పలుగా వస్తున్నాయి. వాటిని ఏమేరకు పరిష్కారం చేస్తారన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. సోమవారం అధికారులు నిర్వహించే గ్రీవెన్స్‌లో 80 శాతానికి పైగా భూ సమస్యలపైనే అర్జీలు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగానూ ఇదే సమస్యగా ఉంది. దీంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి మండలంలో రోజూ ఒక గ్రామంలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభంలో పాల్గొన్నారు. తర్వాత అధికారులతోనే నడుస్తోంది. పాలకపక్ష నేతలు ఎవరూ వాటిపై శ్రద్ధ చూపడం లేదనే చర్చ సాగుతోంది.

రెవెన్యూ సదస్సుల్లో గ్రామాల్లో ఎప్పటి నుంచో ఉన్న భూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయి. ఇప్పటివరకూ 324 గ్రామాల్లో సదస్సులు జరగ్గా 8275 అర్జీలు వరకూ వచ్చాయి. వాటిలో అక్కడక్కడే 147 అర్జీలకు పరిష్కారం చూపారు. మిగతావన్నీ విచారణ చేసి పరిష్కారం చూపాల్సి ఉంది. గ్రామసభలు నిర్వహించి అర్జీలు తీసుకుంటున్నారు. వాటిని మళ్లీ క్షేత్రస్థాయిలో సిబ్బంది వెళ్లి పరిశీలన చేయాలి. భూసర్వేల వల్లనూ వివాదాలు పెరిగాయి. అవి కూడా వీటికి తోడయ్యాయి. సరిహద్దు వివాదాలు, అసైన్‌భూములు, గ్రేజింగ్ పోరంబోకు, ఆక్రమణలు, సర్వే నెంబర్లు తారుమారు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల మోసాలతో



మద్దిపాడు మండలం, రాచవారిపాలెంలో రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా (ఫైల్)

బాధితులు, స్థలం ఒకటి రిజిస్ట్రేషన్ వేరే సర్వేనెంబర్లతో చేయ డం ఇలా అనేకరకాలుగా వివాదాలు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో పొలాలను ఎక్కించుకోవడం పెద్ద సవాలుగా మారింది. పాసుపుస్తకం ఉండి ఆన్‌లైన్‌లో లేకుంటే ఆ భూమికి భద్రత లేదు. పూర్వీకుల నుంచి వచ్చిన వార సత్వ భూములను ఇప్పుడు హక్కు దారులపై మార్చుకోవడం గగనమవు తోంది. భూముల ధరలు పెరగడంతో పైరవీలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. మాన్యాల కింద ఉన్న భూములను కాజేస్తున్నారు. బాధితులకు న్యాయం జరగడం లేదు. పాసుపుస్తకం తీసుకోవాలంటే ఒంగోలు చుట్టుపక్కల ఉన్న భూములకు పెద్దపనిగా మారింది. జగనన్న కాలనీలకు సేకరించిన భూముల్లోనూ పలు చోట్ల పేచీలున్నాయి. బలవంతంగా లాక్కున్నారంటూ అర్జీలు వస్తున్నాయి. పరి హారం కోసం నిర్వాసితులు అర్జీలు తీసుకుని తిరుగుతూనే ఉన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలైన్లకు సేకరించిన భూములకు సకాలంలో పరిహారం రాకపోవడం, సేకరణలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులూ ఉన్నాయి. కొందరు భూసేకరణపై కోర్టులను ▶ 2లో


వ్యవసాయ సహకార సంఘాలకు
ఆదాయపు పన్ను శాఖ నోటీసులు

- పన్ను చెల్లించని కొన్ని సంఘాల ఖాతాలు సీజ్
- కొత్త రుణాలు వచ్చే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గత సంవత్సరాలుగా కోట్ల రూపాయల మేర ఆదాయపన్ను బకాయిలు న్యాయంటూ ఆ శాఖ అధికారులు నోటీసులు పంపారు. జిల్లాలో 112 సహకార సంఘాలుండగా అన్నింటికీ నోటీసులు వెళ్లాయి. ఇప్పటికే జిల్లాలో ఉన్న సూరేపల్లి, రమణాయపాలెం, గూడవల్లి సంఘాల బ్యాంకు ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. దీంతో జిల్లాలో రైతులకు సంబంధించి సహకార సంఘాల లావాదేవీలు నిలిచిపోయాయి. గ్రామాల్లో రైతుల వ్యవసాయ అవసరాల కోసం సహకార సంఘాల ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇస్తారు. ఇందుకోసం రైతుల నేతృత్వంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఏర్పడ్డాయి. వ్యవసాయ సీజన్‌లో ఈ సంఘాలు రైతులకు రుణాలు ఇచ్చి పంట పండించుకోడానికి ఆర్థిక చేయూతనిస్తాయి.

రుణాలు తీసుకున్న రైతులు తమ పంట



GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
INCOME TAX DEPARTMENT
OFFICE OF THE TAX RECOVERY OFFICER
TRO PCIT, VIJAYAWADA

To,
RAMANAYAPALEM PRIMARY AGRICULTURAL COOPERATIVE SOCIETY LIMITED
7-3 RAMANAYAPALEM (VG),CHERUKURU POST
PARCHUR MD
PRAKASAM 523109,Andhra Pradesh
India

PAN:	Assessment Year:	Dated:	DIN & Letter No:
AACAR0670A	2018-19	17/12/2024	ITBA/COM/F/17/2024-25/1071307717(1)

Sir/ Madam/ M/s.

Subject: Proceedings under Second Schedule of Income-tax Act - Form/ITCP

F.No:TRC-496/AACAR0670A/TRO/VJA/2024-25

ITCP-1

(SEE RULE 2 OF SECOND SCHEDULE OF THE INCOME TAC ACT,1961)

NOTICE OF DEMAND TO THE DEFAULTER

This is to certify that a sum of Rs.80,20,44,984/- has become due from you for the Asst. Years 2016-17, 2018-19 & 2019-20 in the status of AOP details of which are given on the reverse.

రూ.80 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాలంటూ రమణాయపాలెం పిఎసిఎస్‌కు ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసు

చేతికి వచ్చాక సదరు రుణాలను సంవత్సరం లోపు ఏడు శాతం వడ్డీతో చెల్లించుకునే అవకాశం ఉంది. ఇలా సహకార సంఘాల ద్వారా రైతుల కోసం జరిగే లావాదేవీలపై ఆదాయపు పన్ను ఉండేది కాదు. ఈ మేరకు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే ఇటీవల ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిబంధనలు మారాయని, గడిచిన 7 సంవత్సరాలుగా సహకార సంఘాల మధ్య జరిగిన లావాదేవీలు భారీ స్థాయిలో ఉన్నాయని పేర్కొని, వాటికి సంబంధించి ఆదాయపు పన్ను, సర్‌ఛార్జీతో సహా కట్టాలని నోటీసులు పంపించారు. ఈ విధంగా జిల్లాలో ఉన్న 112 సహకార సంఘాలు రూ.200 కోట్ల పైనే ఆదాయపు పన్ను కట్టాలని అధికారులు నోటీసులు పంపిచినట్లు చెబుతున్నారు. జిల్లాలోని పర్చూరు సహకార సంఘం మొత్తం లావాదేవీలు రూ.4 కోట్లయితే రూ.10 కోట్లు ఆదాయపు పన్ను కట్టాలని నోటీసులు ఇచ్చారు. అన్నంబొట్లవారి పాలెం లావాదేవీలు రూ.2.96 కోట్లు అయితే రూ.5.10 కోట్లు కట్టాలని, రమణయ్యపాలెం సంఘం ద్వారా జరిగింది రూ.11 కోట్లు అయితే రూ.80.24 కోట్లు పన్ను కట్టాలని, కొమర్నేనివారిపాలెం సొసైటీ లావాదేవీలు రూ.1.7 కోట్లు అయితే రూ.4 కోట్లు, ఆదిపూడి సంఘం లావాదేవీలు రూ.4.49 కోట్లు అయితే రూ.7. 20 కోట్లు ఆదాయపు పన్ను కట్టాలని నోటీసులు వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటికే సూరేపల్లి, రమణాయపాలెం, గూడవల్లి సంఘాలతో పాటు జిల్లాలో మరికొన్ని సంఘాల బ్యాంకు ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. ఇలా నోటీసులతో పాటు బ్యాంకు ఖాతాలు కూడా సీజ్ చేయటంతో సదరు సంఘాల ద్వారా రైతులకు ▶ 2లో



గుర్తింపుకార్డులు పరిశీలిస్తున్న పోలీసులు

బాలిరెడ్డినగర్‌ని చుట్టుముట్టిన పోలీసులు

8లో ▶

రిజర్వేషన్లు తారుమారు చేసిన అధికారులపై
క్రమశిక్షణా చర్యలు

పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు ఉత్తర్వులు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీలో 2020 లో జరిగిన నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు తారుమారు చేయడంపై నాటి కమిషనర్ కె.హేమావతి, మరో ముగ్గురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేలా పురపాలక శాఖ కార్యదర్శి కె.కన్నబాబు జీవో నెంబరు 989ని బుధవారం జారీ చేశారు. 2020లో జరిగిన పురపాలక ఎన్నికల సమయంలో నగర పంచాయతీ ఛైర్మన్‌తో పాటు నగర పంచాయతీలోని పలు వార్డుల రిజర్వేషన్లను అప్పటి అధికార పార్టీ నాయకుల అండదండలతో అధికారులు తారుమారు చేశారని గిద్దలూరు పట్టణానికి చెందిన బొంతా పూర్ణచంద్రారెడ్డి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అధికార పార్టీ నాయ



కుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తూ వచ్చారు. అప్పటి కమిషనర్ కె.హేమావతి, టీపీబీవో ఎస్‌కె మహబూబ్‌బాషా, మేనేజర్ షేక్ నూరుల్లా హుస్సేన్, సీనియర్ సహాయకులు టిటిసి ఆశిష్ కుమార్‌పై ఏపీసీఎస్ (సీసీఅండ్ఏ) రూల్స్ 1991 ప్రకారం చర్యలు తీసుకోవాలని పుర పాలకశాఖ డైరెక్టర్‌కు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

'అమిత్‌షా'ను బర్తరఫ్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన ఉత్తమ దేశ భక్తుడు, మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిజమైన అభివద్ధిని కాంక్షించి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అలాంటి వ్యక్తిపై నోరు పారేసుకోవడం అన్యాయమన్నారు. మనువాదులు, సంఘపరివార్ శక్తులు వారి మనసులోని అంబేద్కర్‌పై ద్వేషాన్ని, విష భావజాలాన్ని బయటపెట్టారన్నారు. కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య రజకవత్తి దారుల సంఘం జిల్లా నాయకులు మంచిగులపాటి శ్రీను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ అధికారంలో ఉంటూనే రాజ్యాంగాన్ని, పార్లమెంట్, చట్టాలను కించపరుస్తున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని దెబ్బతీస్తూ మను ధర్మాన్ని ముందుకు తెస్తూ.. ప్రజల భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పఠాన్ కరిముల్లాఖాన్ మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను తక్షణం పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, వారి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నిరంతరం రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అనాలోచితంగా చేసినవి కాదని, బిజెపి నిరంతరం రాజ్యాంగానికి, దళిత ప్రజలు, అణగారిన వర్గాలకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై వ్యతిరేకతే మాటల రూపంలో బయటకు వచ్చిందని విమర్శించారు. అమిత్‌షా వ్యాఖ్యలను దేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి దేశ ప్రజలకు, భారత రాజ్యాంగానికి ఎంత వ్యతిరేకమో ఈ వ్యాఖ్యలు ద్వారా దేశ ప్రజలందరికీ తెలిసిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రమాదం మరింత పెరగబోతుందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రజలందరూ ఐక్యంగా బిజెపి విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర బహుజన్, అంబేద్కర్ ఆశయ సాధన నాయకులు మధుసూదన్‌రావు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి టి తిరుపతిరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్ డి హుస్సేన్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూసమస్యలకు పరిష్కారం దొరికేనా?

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయిం చారు. ఇవన్నీ రెవెన్యూ వివాదాల్లో చేరిపోయాయి. వెలిగొండ నిర్వాసితులు పరిహారం కోసం తిరుగుతూనే ఉన్నారు. నిర్వాసితుల జాబితాల్లో పేర్లు లేవని కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నారు. వెలిగొండ నిర్వాసితుల నుంచి ఎన్నో అర్జీలు జిల్లా కేంద్రానికి వచ్చాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోనూ ఇంకా నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పునరావాసం జరగలేదు. వీళ్లంతా తిరుగుతూనే ఉన్నారు. ప్రతి గ్రామం నుంచీ ఎప్పటినుంచో ఉన్న సమస్యలు పది నుంచి ఇరవై వరకూ వస్తున్నాయి. గ్రామాల్లో రాజకీయాలతోనూ ముడిపడి ఉన్నాయి. తీరప్రాంతాల్లో ఉప్పుభూములు, అసైన్డ్‌భూములు అన్నీ ఆక్రమణల్లోనే ఉన్నాయి. రెవెన్యూ సదస్సులు ప్రస్తుతం అర్జీలు స్వీకరించే కార్యక్రమాలుగా మారాయి. అక్కడికక్కడే పరిష్కారం చూపే దిశగా అధికారులు కనీసం కొన్ని కీలక సమస్యలపైనైనా దృష్టి సారించాలి. ఎక్కువసార్లు జిల్లా కేంద్రానికి వచ్చి పరిష్కారం కాని వాటిపై ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఏదో ఒక ప్రాతిపదిక పెట్టుకోకుంటే భూ వివాదాలకు పరిష్కారం కష్టమే..

వ్యవసాయ సహకార సంఘాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

కొత్త రుణాలు ఇవ్వడానికి గానీ, పాత రుణాలు కట్టించుకోవడానికి గానీ అవకాశం లేకపోవడంతో సహకార సంఘాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. బాపట్ల జిల్లాలో ఉన్న అన్ని సహకార సంఘాలకు ఆదాయపు పన్ను శాఖ వారు నోటీసులు ఇచ్చారని జిల్లా సహకారశాఖ అధికారి సిహెచ్.శ్యాంసన్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని సహకార సంఘాలు పాన్‌కార్డు తీసుకోవడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా ఆదాయపుపన్ను బకాయిలు ఉన్నట్లు వచ్చిందన్నారు. ఇప్పటికే కొన్ని సంఘాల తరపున ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ విషయమై న్యాయ సలహాలు తీసుకుని, రైతులు ఇబ్బందులు పడకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 120/2024

Between:-

తిరుమలశెట్టి ప్రభూజి ...... వాది

V/s

తిరుమలశెట్టి ఉమామహేశ్వరరావు ..... ప్రతివాది

To,

తిరుమలశెట్టి. ఉమామహేశ్వరరావు

S/o సాంబశివరావు R/o స్వర్ణపాలెం (V)

కారంచేడు (MD) (Parchur DMC)

పై నెంబరు దావాలో ప్రతి వాది అయిన నీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపిననూ, జారీ కానందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ దిన పత్రిక ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది :-26-12-2024 వ తేదీ ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టులో మీరు గాని, మీ అడ్వకేట్ ద్వారా కానీ హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడను.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ : 26-12-2024

ఇట్లు

కొల్లా నరేంద్ర కుమార్

వాది తరుపు న్యాయవాది

పర్చూరు

Cell No: 94406 38201

CHANGE OF NAME

I, **SANNEBOYINA VENKATA DATTA (Old Name)** S/o. VENKATA KRISHNAIAH R/o. D.No.22-35, Indiranagar, Addanki town, Addanki Mandal Bapatla (District), A.P., INDIA., have changed my name as **(New Name) SANNEBOINA VENKATA DATTA S/o. VENKATA KRISHNAIAH.** Hereafter my name is known as **SANNEBOINA VENKATA DATTA S/o. VENKATA KRISHNAIAH** for all purposes. 7989460338

అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-పామూరు

అష్ఫాఖుల్లాఖాన్ 97వ వర్ధంతి ఆవాజ్ ఆధ్వర్యంలో పప్పు వెంకోబరావు మీటింగ్ హాల్‌లో సయ్యద్ గౌస్ బాషా అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సభలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ అష్ఫఖుల్లాఖాన్ మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి ప్రాణాలను అర్పించిన యోధుడని అన్నారు. ఆయన పోరాటం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని అన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటంలో వేలాదిమంది ముస్లింలు ప్రాణాలు అర్పించారని, నేటి బిజెపి ప్రభుత్వం మైనార్టీలను రెండో తరగతి పౌరులుగా మార్చేందుకు కొత్త చట్టాలను తీసుకొస్తోందని, వీటికి వ్యతిరేకంగా మైనారిటీలు ఐక్యమై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని, హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలని అన్నారు. ముందుగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఆవాజ్ నాయకులు రియాజ్, షేక్ అలా బక్షు, షేక్ మస్తాన్, షేక్ ఇస్మాయిల్, షేక్ రహంతుల్లా, గులాం రసూల్, ఖాదర్ వలి, ముస్లిం మైనార్టీ నాయకులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DARSI

A.S.No. 61 / 2023

Singam Veera Reddy & Others ..Appellant

Vs

Avula Venkateswara Reddy & others ..Respondents

To:

R3. Avula Jaya Rami Reddy,
S/o. Venkateswara Reddy
R6. Avula Jaya Lakshmi,
D/o. Venkateswara Reddy,
R3,R6 are R/o. Lakkavaram Village, Tallur Mandal, Prakasam District.

Where as the above named petitioners / appellants has instituted a Appeal against you and another for the reliefs mentioned in the Appeal. The case is posted to **30.12.2024** for your appearance. Hence you are hereby appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the Appeal, on the day of **30th December 2024 at 10.30 A.M.** to answer the Appeal. Please take notice that in default of your appearance on the before mentioned the Appeal will be heard in determine in your absence.

By Order Of The Court

Place :Darsi
Date : 19-12-2024

Veresi Ramana Reddy, B.Com., B.L.,
Advocate for the Plaintiff, Darsi,
Cell : 9441275441

NOTICE

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, DARSI

O.S.No. 69 / 2022

Muttukuri Nageswar Rao ..Plaintiff

Vs

Othuri Samba Siva Rao & others ..Defendants

To:

D3. Othuri Srinu, 28 years
S/o. Samba Siva Rao
D6. Muttukuri Samba Rao,
60 years, W/o. Pullaiah,
D8. Muttukuri Sridevi,
23 years W/o. Naga Raju, working as a V.R.O.
R3,R6,R8, are R/o. Mannepalli Village, Tallur Mandal, Prakasam District.

Where as the above named Plaintiff has instituted a Suit against you and others for the reliefs mentioned in the plaint. The case is posted to **03.01.2025** for your appearance. Hence you are hereby appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the day of **3rd January 2025 at 10.30 A.M.** to answer the Suit. Please take notice that in default of your appearance on the before mentioned the Suit will be heard in determine in your absence.

By Order Of The Court

Place :Darsi
Date : 19-12-2024

Veresi Ramana Reddy, B.Com., B.L.,
Advocate for the Plaintiff, Darsi,
Cell : 9441275441

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 757/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (e-విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచ్ .. వాది

వర్సస్

కోటపాటి కాశిరెడ్డి మరియు వగైరాలు ..ప్రతివాదులు

To

4వ ప్రతివాది చిరునామా

షేక్ అబ్దుల్ రజాక్ తండ్రి షేక్ అహమ్మద్,
వయస్సు సుమారు 50 సంవత్సరాలు,
నివాసం డో.నెం. 9-80,
నియర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,
నెహ్రూ నగర్, కందులాపురం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 523333

పై నెంబరు దావాలోని వాది దావా ఫ్లయింటు పరిహారం రాగోరి నీ పై కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-01-2025వ తేదియున్నది. నీవు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 19-12-2024 ఇట్లు

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 750/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి .. వాది

వర్సస్

1) నరాల పిచ్చి చెన్నారెడ్డి
2) నరాల భరత్ క్రిష్ణారెడ్డి .. ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

నరాల భరత్ క్రిష్ణారెడ్డి తండ్రి నరాల పిచ్చి చెన్నారెడ్డి,
హిందూ, వయస్సు సుమారు 34 సం.లు,
వ్యవసాయం, నివాసం 7-26, రామాలయం వీధి,
మొహిద్దీన్‌పురం గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

2వ ప్రతివాది చిరునామా

గార్లపాటి పాండురంగయ్య తండ్రి బాలరంగయ్య,
హిందూ, వయస్సు సుమారు 54 సం.లు,
వ్యవసాయం, నివాసం 8-46, రామాలయం వీధి,
మొహిద్దీన్ పురం గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు దావాలోని వాది దావా ఫ్లయింటు పరిహారం రాగోరి మీ పై కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-01-2025వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 19-12-2024 ఇట్లు

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 758/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి .. వాది

వర్సస్

1) చేగిరెడ్డి పోతిరెడ్డి
2) నరాల పెద్ద సింగరరెడ్డి .. ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

చేగిరెడ్డి పోతిరెడ్డి తండ్రి పోతిరెడ్డి,
హిందూ, వయస్సు 42 సం.లు,వ్యవసాయం,
పిరికాయగుళ్ల గ్రామం, బేస్తవారిపేట మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

2వ ప్రతివాది చిరునామా

నరాల పెద్ద సింగరరెడ్డి తండ్రి సింగారెడ్డి,
హిందూ, వయస్సు సుమారు 45 సం. లు,
వ్యవసాయం, నివాసం 7-26, రామాలయం వీధి,
మొహిద్దీన్ పురం గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు దావాలోని వాది దావా ఫ్లయింటు పరిహారం రాగోరి మీ పై కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-01-2025వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 19-12-2024 ఇట్లు

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిలా.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.73/2023

ఓ.యస్.నెం.153/2017

మధ్యలో :

ఆళ్ళ నాగేశ్వరరావు ...డి.హెచ్.ఆర్

మరియు

ఆళ్ళ లక్ష్మీనారాయణ (Died), వగైరాలు...జె.డి.ఆర్సు :-

2nd J.D.R :-

ఆళ్ళ రత్నకుమారి వురఫ్ రత్తమ్మ,
భర్త (లేటు) లక్ష్మీనారాయణ,
నివాసం - డోరు నెం.32-54-138,
సాయి అరుణాచలం అపార్టుమెంట్,
రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

5th J.D.R :-

ఆళ్ళ అమర క్రిష్ణ తండ్రి (లేటు) లక్ష్మీనారాయణ,
నివాసం - డోరు నెం.32-54-138,
సాయి అరుణాచలం అపార్టుమెంట్,
రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇ.పి.లో జె.డి.ఆర్స్2 మరియు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా U/Order 21, Rule 66 నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు U/Order 21, Rule 66 నోటీసులు జారీ చేయు నిమిత్తము తేది 03.01.2025న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 03-01-2025.

ఇట్లు

గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
డి.హెచ్.ఆర్స్ తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

చీరాలలో గోవా మద్యం

- ఓ మహిళ అరెస్టు
-166 బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

గోవా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న ఓ మహిళను ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి 116 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అందిన వివరాల ప్రకారం.... చీరాల మండలం ఆమోదగిరిపట్నం సాయిబాబా గుడి సమీపంలో శ్రావణి అనే మహిళా గోవా రాష్ట్రానికి చెందిన మద్యాన్ని విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎక్సైజ్ పోలీసులు చీరాల ఒన్‌టౌన్ పోలీసుల సహకారంతో శ్రావణి ఇంటిపై దాడులు నిర్వహించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

ఇంట్లో తనిఖీలు నిర్వహించి 147 క్వార్టర్ బాటిళ్లు, 9 ఫుల్ మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ శ్రీహరి మాట్లాడుతూ శ్రావణి అనే మహిళ గోవా రాష్ట్రం నుంచి మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. దీంతో దాడులు నిర్వహించిన మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎపి ట్యాక్స్ కట్టకుండా అక్రమంగా ఎన్‌డిపి సేల్ చేయటం నేరమని తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది, చీరాల ఒన్‌టౌన్ పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ

జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రభుత్వ లక్ష్యాల మేరకు అధికారుల సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి జిల్లాను అబివృద్ధి పథంలో ముందుకు నడపాలని జడ్‌పి సిఇఒ వి.జ్యోతి బసు తెలిపారు. గ్రామాల సుస్థిరాభివద్ధి, లక్ష్యాలు, స్థానికీకరణ అనే అంశంపై నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి వనరులను అందుబాటులో ఉంచే విధంగా, వనరుల సమర్థవంతమైన నిర్వహణ, భవిష్యత్తు తరాల వారికి వాటిని అందించే విధంగా రూపొందించబడిన పథకాల పట్ల అధికారులు, సిబ్బంది ఒకరిఒకొరు తోడ్పాటు అందించుకొని లక్ష్యాల మేరకు ప్రగతి కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కషి చేయాలని కోరారు. ఇటిసి బాపట్ల ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ , రాష్ట్రస్థాయి పరిశీలకులు వెంకట్రావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సుస్థిర అభివద్ధికి తోడ్పడే 17 అంశాల పట్ల సిబ్బందికి మరియు అధికారులకు కూలంకషంగా వివరించారు. ప్రణాళిక బద్ధమైన అంచనాల తయారీ వాటి విధివిధానాల గురించి అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, ఎంఇఒ పులిలాజర్, కనగాల , కావూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ జీవన లత, సలేహా జుబె, యుపిఆర్ ఆర్‌డికెజిఎ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండల పరిధిలోని చెక్కావారిపాలెం గ్రామంలో బాపట్ల శ్రీ సత్యసాయి గ్రామ సేవా విభాగం, రేపల్లె శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి పాలసేకరణ కేంద్రం నిర్వాహకులు లంకోజి రామకోటయ్య , నాళం నిరంజనరావు, వెంకట సుబ్బారావు, రాగం కళ్యాణ్ ఆర్థిక సహకారం అందించారు. పశువైద్యశాఖ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పున్నయ్య శాస్త్రి మందులు ఉచితంగా అందజేశారు. కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ, సిబ్బంది పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం శ్రీ బూర్గుల సంగమేశ్వర శాస్త్రి ఆర్థిక సహకారంతో రైతులకు 100 నిమ్మ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా గ్రామసేవా విభాగం ఇన్‌ఛార్జి తుమ్మల శ్రీనివాసరావు, జిల్లా సేవదళ్ గోవర్ధనరావు, బాపట్ల సమితి సేవాదళ్ సమన్వయకర్త కామేశ్వరరావు, మహిళా సేవాదళ్ సమన్వయకర్త కె.సుధారాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- అద్దంకి

భూ వివాదాల నేపథ్యంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. అద్దంకి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు అన్నదమ్ములు. నాగేశ్వరావు గతంలో మతి చెందాడు. అప్పటి నుంచి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల మధ్య భూ తగాదాలు నడుస్తున్నాయి. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. కోర్టుకూ వెళ్లారు. ఈ క్రమంలో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గురువారం భూమిని దున్నేందుకు ప్రయత్నించగా వెంకటేశ్వర్లు అడ్డుకున్నాడు. అక్కడ ఏం జరిగిందో ఏమో కానీ తెలియదు గానీ వెంకటేశ్వర్లు మతి చెందాడు. పొలం దున్నుతున్న సమయంలో వెంకటేశ్వర్లు అడ్డుకోవడంతో అతనిపై నుంచి ట్రాక్టర్ నడపడం వల్లే ఆయన మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఎస్ఐ ఖాదర్ బాషా, తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- బాపట్ల

జాతీయ వినియోగదారుల దినోత్సవం-2024 ను పురస్కరించుకొని విద్యార్థు లకు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. బాపట్ల పట్టణంలో ఎవివి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో గురువారం ఈపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో చీరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఐ.ఈశ్వరి, పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి.వెంకటరమణ వ్యాసరచన పోటీల్లో తెలుగు, ఆంగ్ల విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. వక్తృత్వ పోటీల్లో బాపట్ల ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వి.గీతిక , పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎం. జ్యోతిశ్రీ తెలుగు, ఆంగ్ల మీడియంలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. పాఠశాల స్థాయి వ్యాసరచన పోటీల్లో కొండ మంజులూరు ఎస్ఆర్‌జెఆర్‌వై ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్.పవన్ గోపికష్ణ, బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి ఎస్‌కె. జాను తెలుగు, ఆంగ్ల మీడియం లో ప్రథమ స్థానంలో సాధించినట్లు తెలిపారు. వక్తృత్వ పోటీలలో కొండ మంజులూరు ఎస్ఆర్‌జెఆర్‌వై ఉన్నత పాఠశాల విద్యార్థి కె. జాన్ బాబు , ఈపురుపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, విద్యార్థి కె .తేజశ్రీ తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఈనెల 23న నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు. విజేతలను బాపట్ల ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి యర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం తదితరులు అభినందించారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

భార్యపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-మార్కాపురం

భార్యపై అనుమానంతో భర్త గొడ్డలితో దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటన మార్కాపురం మున్సిపాలిటీ రెండవ వార్డు పరిధిలోని శాంతినగర్‌లో గురువారం చోటు చేసుకుంది. పెద్దారవీడు మండలం ఏనుగుల దిన్నెపాడు గ్రామానికి చెందిన బలుసుపాటి కొండయ్య పెద్దదోర్నాల మండలంలోని చిన్నగుడిపాడు గ్రామ విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నాడు. కొంత కాలంగా మార్కాపురం పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇటీవల కాలంలో భార్య మరియమ్మపై భర్త కొండయ్య అనుమానం పెంచుకున్నాడు. దీంతో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. గురువారం తెల్లవారు జామున కూడా గొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన కొండయ్య గొడ్డలితో దాడి చేశాడు. దీంతో మరియమ్మ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రురాలిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఒన్‌టౌన్ ఎస్ఐ ఎం.సైదుబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూల్‌డ్రింక్స్ వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం

కూల్‌డ్రింక్స్ ఏజెన్సీ వ్యాపారి పులి ఉమా మహేశ్వరరెడ్డి(60) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అందిన వివరాల ప్రకారం.. ఉమామహేశ్వరరెడ్డి చీరాల ప్రాంతానికి చెందిన వ్యక్తి. వ్యాపార నిమిత్తం 30 సంవత్సరాల క్రితం మార్కాపురానికి వచ్చారు. ఉమామహేశ్వర ఏజెన్సీతో కూల్‌డ్రింక్స్ డీలర్‌గా వ్యాపారం చేస్తున్నాడు. కుమారుడు, కుమార్తెకు వివాహాలు జరిపించారు. వారు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. మార్కాపురంలో ఉమా మహేశ్వరరెడ్డి, ఆయన భార్యఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఈక్రమంలో హైదరాబాద్‌లో మనుమడి పుట్టినరోజు వేడుకలకు ఉమామహేశ్వరరెడ్డి తన భార్యను పంపాడు. జవహర్‌నగర్ కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో సొంత ప్లాటు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్ నుంచి ఉమామహేశ్వరరెడ్డి కుటుంబీకులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో తెలిసిన వారికి ఫోన్ చేశారు. ఇంటికి వెళ్లి చూడగా ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లో ఉన్న కుటుంబ సభ్యులకు తెలిపారు. పట్టణ ఎస్ఐ సైదుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఇసి ఆదేశాలు పాటించాలి

ప్రజాశక్తి-వేమూరు

నూతన ఓట్ల నమోదు విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని జడ్‌పి సిఇఒ వి. జ్యోతి బసు తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో వేమూరు నియోజకవర్గ పరిధిలోని అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి సిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీన్ని ప్రతి ఒక్కరూ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు తహశీల్దారు సుశీల, భట్టిప్రోలు తహశీల్దారు శ్రీనివాసరావు,కొల్లూరు, అమతలూరు, చుండూరు మండలాల తహశీలార్లు, ఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి- అద్దంకి

ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకొని భవిష్యత్తు తరాలకు అందించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మస్తాన్‌రావు తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. దామోదరం, మార్టూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.సురేంద్ర బాబు, అద్దంకి టెక్నికల్ ఎఇఇ వి.బాలకోటేశ్వరరావు, అద్దంకి టౌన్ ఎఇఇ ఎన్.శ్రీనివాసరావు, మేదరమెట్ల ఎఇఇ ఎం.శ్రీనివాసరావు, సంతమాగులూరు ఎఇఇ వి.దీపక్, బల్లికురవ ఎఇఇ కె.శ్రీనివాసరావు, ఎఇలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖోఖో బాలుర జట్టుకు శిక్షణ పూర్తి

ప్రజాశక్తి- పంగులూరు.

తిరుపతి జిల్లాలో పుత్తూరులో ఈనెల 20 ,21 ,22, తేదీల్లో అండర్ -19 బాలుర స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టు సిద్ధమైనట్లు అండర్ -19 స్కూల్ గేమ్స్ సెక్రెటరీ డి.చింపారెడ్డి గురువారం తెలిపారు. ఈ జట్టుకు పంగులూరు లోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో గత 20 రోజుల నుంచి కళాశాల పీడీ మేకల సీతారామిరెడ్డి, పంగులూరు గ్రామస్తుల సహకారంతో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ మేకల ఉషారాణి తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-19 ఖోఖో జట్టు గత 24 సంవత్సరాలుగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధిస్తున్నట్లు కళాశాల పీడీ మేకల సీతారాం రెడ్డి తెలిపారు. ఈ పోటీలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రానికి బంగారు పతకం తీసుకురావాలని ప్రకాశం, బాపట్ల జిల్లాల ఆర్ఐఒ సైమన్ విక్టర్, డిఐఇఒ ఎర్రయ్య క్రీడాకారులను ఆశీర్వదించారు.



శిక్షణ పూర్తి చేసుకున్న బాలుర జట్టు

ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు డేవిడ్రాజు, లోకేష్ చక్రవర్తి పాల్గొన్నారు.

అండర్ -19 ఖోఖో పోటీల్లో పాల్గొనే బాలుర జట్టు ఇదే..

అండర్ -19 ఖోఖో బాలుర జట్లులో పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్.భరత్ కుమార్, జి.సాయి, ఎస్.లక్ష్మణరావు,జె. ప్రవీణ్ రెడ్డి, ఎల్.వీరేంద్ర, ఎస్.మతిష్ బాబు, సిహెచ్.గణేష్, సి.లక్ష్మీ నరసింహ, సిహెచ్. బాజీ బాబు (కెప్టెన్), ఎస్కె. బాషా (వైస్ కెప్టెన్), దినేష్, రాణా కిషన్ రెడ్డి శ్రీ (విద్యానికేతన్ సింగరాయకొండ) ఉన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా సీతారాం రెడ్డి, మేనేజర్లుగా ఎస్కె.తలీ నరస్, ఎన్. అజయ్ వ్యవహరిస్తారని ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ చింపారెడ్డి తెలిపారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి- కొల్లూరు

పార్లమెంట్‌లో డాక్టర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకుడు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై ప్రమాణం చేసి దేశాన్ని పరిపాలిస్తూ



కొల్లూరులో నిరసన తెలుపుతున్న నాయకులు



అద్దంకిలో నిరసన తెలుపుతున్న నాయకులు

రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ పెదమంత్రయ్య, పాగోలు లక్ష్మణరావు ,మేడికొండ రమేష్, బేరి అంజయ్య గోళ్ళ కోటయ్య అలపర్తి చిన్న ,పుల్లగూర బన్ను, చిన్నం మనో ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మేదరమెట్ల : పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. ఆంజనేయులు, అంబేద్కర్ వాదులు కార్తీక్, జజ్జన ఆనందరావు, జ్యోతి రమేష్ బాబు, యోహాన్, వీరయ్య, ఎస్‌డిజసర్దార్ ఖాన్, ఎం.పెద్ద సుబ్బారావు, జి. రమణ, డి పార్థసారథి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా డాక్టర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖలతో బిజెపికి రాజ్యాంగం పట్ల గౌరవం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎం.జోసఫ్, పి.తిరుపతి రెడ్డి, పి.ఆదం, రావులపల్లి కోటేశ్వరరావు, కె.హనుమంతరావు ఉసురుపాటి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



ముండ్లమూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

ముండ్లమూరు : అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ.. ముండ్లమూరు మండలంలోని శంకరాపురంలో సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ఎర్రయ్య, నంబూరి వెంకటేశ్వర్లు, నంబూరి అక్కరావు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లాఖాన్ - రాంప్రసాద్ బిస్మిల్ ఆశయాలను

నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతి రూపాలైన అష్ఫాఖుల్లాఖాన్- రాంప్రసాద్ బిస్మిల్ బలిదానం ఎప్పటికీ వృథా కాదని, వారి లక్ష్యాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర నాయకులు షేక్ మహ్మద్ బాషా తెలిపారు. భరతమాత దాస్య విముక్తి కోసం పోరాడి ఉరికంబాన్ని ముద్దాడిన దేశభక్తులు అష్ఫాఖుల్లా ఖాన్- రాంప్రసాద్ బిస్మిల్ అమరత్వం సందర్భంగా గన్నవరం రోడ్డులో విప్లవవీరులకు గురువారం నివాళులర్పించారు. ముందుగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షేక్ కమాలుద్దీన్ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు షేక్ మహ్మద్ బాషా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్య, లౌకికవాద, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ కాషాయ కార్పొరేట్ ఫాసిజాన్ని రెచ్చగొడుతూ, ప్రజల్లో అనైక్యతను సృష్టిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత విప్లవ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సుజాత, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పలపాటి అచ్యుతరామరాజు, టైలర్స్ అసోసియేషన్ నాయకులు ఖాజా, మధు, అల్లాభక్షు, రాధా కష్ణమూర్తి, జాకిల్, అంజయ్య, నాగేంద్ర, జాన్ వెస్లీ పాల్గొన్నారు.



నివాలకుర్పిస్తున్న నాయకులు

కేంద్ర హోం మంత్రి క్షమాపణలు చెప్పాలి

సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన రాజ్యాంగ కర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను పార్లమెంట్ అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు షేక్ మహ్మద్ బాషా డిమాండ్ చేశారు.

ప్రభుత్వ వైద్యశాలలో డబ్బు వసూలుపై విచారణ

ప్రజాశక్తి- మార్టూరు

ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ నుంచి డబ్బు వసూలు చేసిన ఘటనపై వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి శేషుకుమార్ గురువారం విచారణ జరిపారు. మండల పరిధిలోని వలపర్ల గ్రామానికి చెందిన తన్నీరు రేణుకపై ఆమె భర్త బుధవారం దాడి చేశాడు. దీంతో గాయపడిన రేణుక శికిత్స నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. గాయపడిన రేణుకకు చికిత్స కోసం డైనో ప్లాస్టర్ అవసరమైంది. ఆ ప్లాస్టర్ ఆసుపత్రిలో లేదని, బయట నుంచి తెప్పించాలని ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ శివ నాయక్ పేషంట్ వద్ద రూ.200 వసూలు చేశాడు. ఈ విషయమై పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీంతో స్పందించిన వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి శేషుకుమార్ మార్టూరు వైద్యశాలకు వచ్చి విచారణ జరిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డైనో ప్లాస్టర్ మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి సప్లై లేని విషయం నిజమేనని తెలిపారు. అయితే పేషెంట్ నుంచి నగదు వసూలు చేసి చికిత్స అందించడం సమంజసం కాదన్నారు. పేషెంట్ రేణుక విషయంలో జరిగిన ఘటన పట్ల తాము విచారిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమయానికి ఆసుపత్రిలో లేని మందులు లేదా మెటీరియల్ ఆసుపత్రి బడ్జెట్‌లోనే కొనుగోలు చేయించి పేషెంట్లకు చికిత్స అందిస్తామని డాక్టర్ శేషుకుమార్ తెలిపారు.



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిదులు

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- అద్దంకి

రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్, బిజిఆర్ మైన్స్ అండ్ ఇన్ఫ్రా లిమిట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీకష్ణ, డాక్టర్ దేవపాలన, జ్యోతి చంద్రమౌళి అళహరి హరిప్రసాదు, పసుపులేటి ఆంజనేయులు, దివాకర్ దత్తు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, ఎజిపి యరమోతు రమేష్ బాబు , కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబూరావు, కొల్లా భువనేశ్వరి, అంజాద్ బాషా పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాత

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

మండల పరిధిలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో విద్యార్థులకు పుట్టంరాజు బుల్లియ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీరామచంద్రమూర్తి సహకారంతో రూ.75 వేల విలువైన మోడల్ టెస్టు పేపర్లను గురువారం అందజేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన టెస్టు పేపర్లను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి ఈ మోడల్ టెస్టు పేపర్లు ఎంతోగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇవి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, అంకమ్మరావు, జ్యోతి, నిర్మల, సంశుదేన్, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.



బ్రోచర్ల ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీ మాగుంట

జాతీయ రైతు దినోత్సవంలో మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ఫార్మర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏఐఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో జరిగిన 'జాతీయ రైతుల దినోత్సవం'లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పథకాల బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్, పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్, ఫైఫా ప్రెసిడెంట్ జవరే గౌడ. ప్రధాన కార్యదర్శి మురళి బాబు, మాజీ శాస్త్రవేత్తలు డాక్టర్ టండన్, డాక్టర్ త్రివేది పాల్గొన్నారు.

వికలాంగురాలి ఉపాధికి సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



సామగ్రి అందజేస్తున్న సర్దార్

ఖమ్మం జిల్లా, పెద్దబీరపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు ఇండ్ల వరలక్ష్మికి టీ, టిఫిన్ హోటల్ పెట్టుకొని జీవనం కొనసాగించడానికి సూర్యశ్రీ ట్రస్ట్ ద్వారా హోటల్‌కు సంబంధించిన సామాగ్రి కొనుగోలు చేసి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష మాట్లాడుతూ దాతలు సత్యనారాయణ రాజు కుర్రపాటి, స్ఫూర్తి ఫౌండేషన్ వారి సహకారంతో వరలక్ష్మికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పక్షవాతం రోగుల సదరమ్ సర్టిఫికెట్‌కు

సోమ, గురువారాల్లో వైద్యపరీక్షలు

జిజిహెచ్ సూపరింటెండెంట్ జమున

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ తాజా మార్గదర్శకాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం నందు పెన్షన్ పొందటానికి పక్షవాతం, తీవ్రమైన కండరాల క్షీణతతో బాధపడేవారు సదరం సర్టిఫికెట్ కోసం ప్రతి సోమవారం, గురువారం (పనిదినాల్లో) జిజిహెచ్‌లో వైద్యులను సంప్రదించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున తెలిపారు. పక్షవాతంతో బాధపడుతూ మంచం, లేదా వీల్‌చైర్‌కు పరిమితమైన వారు మాత్రమే సోమవారం మరియు గురువారం ఓపి నెంబర్ 10లో సంప్రదించాలన్నారు. తీవ్రమైన కండరాల క్షీణిత మరియు ప్రమాదం బారినపడి వెన్నుపూస సమస్యతో మంచానికే పరిమితమైన వారు సోమవారం మరియు గురువారం ఓపి 112ను సంప్రదించాలని కోరారు. సదరం స్లాట్ బుక్ చేసుకున్న రసీదు మరియు ఆధార్ కార్డు వారి వెంట తీసుకొని రావాలన్నారు. ఇందుకు సంబందించిన ఆరోగ్య పరీక్షలు పారదర్శకంగా జరుగుతాయన్నారు. కాబట్టి సదరం సర్టిఫికెట్ కోసం వచ్చు వారు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు. నేరుగా ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు హాజరుకావాలని, సమాచారం కోసం జిజిహెచ్ సదరం డెస్క్‌ను సంప్రదించాలని కోరారు.

మూడో రోజుకు చేరిన మేస్త్రీల దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



దీక్షలను ప్రారంభిస్తున్న దామా శ్రీనివాసులు

నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో తొలగించిన మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం మూడవరోజు కొనసాగాయి. మూడో రోజు దీక్షలను సిఐటియు నగర ఉపాధ్యక్షుడు దామా శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులపై రాజకీయకక్ష సాధింపు ఆపాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా మేస్త్రిలుగా పనిచేస్తున్న వారిని యథావిధిగా కొనసాగించాలని కోరారు. దీక్షలను యూనియన్ నగర కార్యదర్శి టి.విజయ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, కార్మికులు కె.ఆదినారాయణ, సిహెచ్. వెంకటేశ్వర్లు, సిహెచ్.అజయ్‌బాబు, పి.విజయవర్ధన్, గోపి, చందు, అనిల్, రామకష్ణ, శ్యాము, భరత్ పాల్గొన్నారు.

వృద్ధులకు రైలు ఛార్జీల రాయితీపై ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో గత ఇదు సంవత్సరాలలో రైళ్ళలో ప్రయాణించిన వయోవద్ధులు, రైల్వే స్టేషన్లలో వారికి కల్పించిన వసతులు, రైలు ఛార్జీలపై రాయితీ పునరుద్ధరణపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, సాంకేతిక సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ 2020-21 నుండి 2024-25 వరకు వయోవద్ధులతో పాటు 2,230 కోట్ల మంది ప్రజలు రైళ్ళలో ప్రయాణించారని తెలిపారు. రైళ్లలో వయోవృద్ధులు, వికలాంగులు, 45 ఏళ్ల దాటిన మహిళలు, గర్భిణీల సదుపాయం కోసం ప్రతి స్లీపర్ బోగీలో 6 నుండి 7 పడకలు, 3 టయర్ ఏసి బోగీలో 5 నుండి 6 పడకలు, 2 టయర్ ఏసి బోగీలో 3 నుండి 4 పడకల కేటాయిస్తున్నామన్నారు. పట్టణ- శివారు రైళ్ళలో రిజర్వు కాని వసతి కేటాయింపు, ప్రత్యేక రిజర్వేషన్ సెంటర్లు కేటాయింపు, ర్యాంపులు, లిఫ్టులు, పైకి చేర్చే ఎస్కలేటర్లు, హెచ్చరికలు వంటి పలు సదుపాయాలను అదనంగా రైళ్లు, స్టేషన్లలో ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణీకుల కోసం ర్యాంపులు, లిఫ్టులు, పైకి చేర్చే ఎస్కలేటర్లు కల్పించామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.15,510 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైళ్ళలో సేవలు ఏర్పాటుకు ప్రతి ప్రయాణీకు నికి రూ.100 ఖర్చవుతుండగా, రూ.46 సబ్సిడీ ఇచ్చి రూ.54 మాత్రమే టికెట్‌పై వసూలు చేస్తున్నారన్నారు. ప్రయాణీకుల టిక్కెట్లపై 2022-23 లోనే రూ.56,993 కోట్లు సబ్సిడీ ఇచ్చినట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

పెరల్ డిస్టలరీలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -శింగరాయకొండ



తనిఖీ చేస్తున్న డిఐజి రాహుల్‌దేవ్‌శర్మ

శింగరాయకొండ మండలం, పాత శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెరల్ డిస్టలరీలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఐజి రాహుల్‌దేవ్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయన నేరుగా మద్యం తయారీ అవుతున్న ప్లాంట్ మరియు ఐఎంల్ లైన్స్, బ్లెండింగ్ పాయింట్స్, లోడింగ్ పాయింట్స్, ఈఎన్ఏ ప్రొడక్షన్లను పరిశీలించారు. ఇక్కడ నుంచి ఎంత ప్రొడక్షన్ బయటికి వెళుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒంగోలు ఎసి విద్య, డిస్టిలరీ ఎఇఎస్ రఘుమారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈ ఎస్ జనార్ధన్ మరియు శింగరాయకొండ సిఐ శివకుమారి, జయరామిరెడ్డి, సుందరయ్య, సిఐ వినీత, నిర్వహణ అధికారి శివకుమార్‌రెడ్డి, పిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో కరెంట్ బిల్లులు దహనం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్




కరెంటు బిల్లులు దహనం చేస్తున్న నేతలు

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు బిల్లులను నిరసిస్తూ 32వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గురువారం గాంధీ నగర్‌లో కరెంట్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు మాట్లాడుతూ పెంచిన కరెంటు బిల్లులను రద్దు చేయాలని, అదానీతో గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపడాన్ని ఖండించారు. సెకీ ఒప్పందం రద్దు చేయాలని కోరారు. ఇళ్లకు బిగించే స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, స్థానిక నాయకులు బివి రావు, షేక్ పేరు, దాసు, టి సురేష్, రావూరి శ్రీనివాస్, గురవయ్య, షేక్ అబ్దుల్లా, జబ్బార్, చాట్లా సురేష్ పాల్గొన్నారు.

తుపాన్ ప్రభావంతో అలల ఉధృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ



పాకలలో ఉధృతంగా అలలు

తుపాన్ ప్రభావంతో సముద్ర తీరంలో అలల ఉధతి గురువారం కూడా కనిపించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. బుధ, గురువారాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షం కురిసింది. అలల ఉధతి కారణంగా మత్స్యకారులు కూడా వేటకు వెళ్లడం లేదు. తుపాను ప్రభావంతో మత్స్యకారులెవరినీ వేటకు వెళ్లనివ్వకుండా మెరైన్ పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఏఎంసీ పదవి ఎవరికో.!


చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్న ఆశావాహులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న కూటమి కేడర్‌కు ప్రభుత్వ నిర్ణయం జోష్ నింపింది. యర్రగొండపాలెంలో ఉన్న ఏఎంసీకి కమిటీని నియమించనున్నారు. ఏఎంసీకి చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్లను నియమిస్తారు. వాస్తవానికి ఎమ్మెల్యే సిఫార్సులకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. స్థానిక ఏఎంసీల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్ళనున్నాయి. ప్రభుత్వ అనుమతితో కమిటీల నియామకంపై ఉత్తర్వులు జారీ కానున్నాయి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కల్పించింది. చైర్మన్ పదవిపై రిజర్వేషన్‌లను జిల్లా కలెక్టర్ నిర్ధారిస్తారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామకంలో ఇప్పటికే జాప్యం జరిగిందని కూటమి నేతల్లో అసంతప్తి నెలకొంది. ప్రతి కమిటీ ఏడాది కాలానికి నియమిస్తుంది. తదుపరి ఆరు నెలలకు ఒకసారి గరిష్టంగా రెండు పర్యాయాలు అదే కమిటీకి బాధ్యతలు అప్పగిస్తూ గడువు పొడిగిస్తోంది. లేదంటే ఏడాది తరువాత కొత్త కమిటీలకు ప్రాధాన్యత ఇస్తోంది.

చైర్మన్‌గిరి ఎవరికో..?

రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నా సరే కూటమిలో సర్దుబాటు కావాల్సి ఉంది. ఇప్పటిదాకా ప్రభుత్వం నియమించిన నామినేటర్ పదవుల్లో 80 శాతం టీడీపీకి కేటాయించారు. మిగిలిన 20 శాతం కూటమిలో బాగస్వాములైన జనసేన, బీజేపీలకు పదవులను ఇస్తూ భర్తీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల్లోను అదే విధమైన నిష్పత్తిలో పదువులు కేటాయించే అవకాశం ఉందంటూ కూటమిలో చర్చ జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో



యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి ఓటమిపాలైంది. టిడిపి నియోజకవర్గ ఇంచార్జిగా గూడూరి ఎరిక్షన్‌బాబు కొనసాగుతున్నారు. యర్రగొండపాలెం ఏఎంసి భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో వంతులు పంపకం ఎలా ఉంటుందనే దానిపై తర్జన భర్జనలు పడుతున్నారు. ప్రభుత్వ కూటమి పెద్దలే నిర్ణయం తీసుకుని కమిటీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. అయితే ఇతర భాగస్వామ్య పక్షాలు ఆశలు పెంచుకున్నారు. నామినేటన్ పదపుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ ఒకింత అసంతప్తితో ఉన్నారు. ఇతర నామినేటెడ్ పదవుల్లోనైనా న్యాయం జరుగుతుందని నియోజకవర్గ నాయకులు ఆశలు పెట్టు కున్నారు. కమిటీల రిజర్వేషన్ నిర్ధారణ నుంచి కమిటీ చైర్మన్‌ల రిజర్వేషన్ నిర్ధారణ నుంచి పార్టీల పంపకందాకా కూటమి నాయకుల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ప్రభుత్వ నిర్ణయం కోసం అంతా ఎదురు చూస్తున్నారు.

ఏఎంసీ ఆశావహులు డీలా..

ఇప్పటికే రాష్ట్ర స్థాయి నామినేటేడ్ పదవుల్లో జనసేన నుంచి నియోజకవర్గ ఇంచార్జిగా పని చేస్తున్న డాక్టర్ పాకనాటి గౌతం రాజుకు టూరిజం శాఖ డైరెక్టర్‌గా అవకాశం దక్కింది. టిడిపి నుంచి చెవుల అంజయ్య, కె.సేవ్యానాయక్‌లకు గిరిజన కార్పోరేషన్ కో డైరెక్టర్లుగా అవకాశం దక్కింది. కాగా మిగతా నేతలు కనీసం మార్కెట్ యార్డు పదవితోనైనా సరిపెట్టుకుందామని కలలు కంటున్నారు. అయితే కూటమి పార్టీల్లోని సీనియర్ నాయకుల ఆశలు రివర్స్ అయ్యాయి. త్వరలో భర్తీ చేసే ఈ పదవుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్వోఆర్) అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం 50 శాతం చైర్మన్, డైరెక్టర్ పదవులు ఎస్సీ, బీసీ, ఎస్టీలకు కేటాయించనున్నారు. దీంతో పాటు మహిళలకు కూడా పదవుల భర్తీలో ప్రాధాన్యత కల్పించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ 2018లో ప్రభుత్వం జీవో 77 జారీ చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దీన్నే అమలు చేయాలని నిర్ణయించింది. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్‌ను అమలు చేయనున్నారు. బీసీ మైనార్టీలకు 20 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం చొప్పున చైర్మన్ పదవులు కట్టబెట్టనున్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానానే కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయడంతో ఇప్పటి వరకు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్న సీనియర్ నేతలు డీలా పడ్డారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి నామినేటేడ్ పదవులు దక్కిని చాలా మంది ఆశావహులు కనీసం ఏఎంసీ చైర్మన్ పదవినైనా కట్టబెట్టాలని ఒత్తిడి చేస్తూ వచ్చారు. దీంతో యర్రగొండపాలెం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో పేర్లు ఏఎంసి చైర్మన్ పదవికి షికారు చేశాయి. అయితే రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడంతో ఏ సామాజిక వర్గానికి రిజర్వు అవుతుందన్న భయం ఆశావహుల్లో నెలకొంది.



కొండను పరిశీలిస్తున్న ఆర్‌డీవో లక్ష్మీ ప్రసన్న

అక్రమంగా మట్టి తవ్వితే చర్యలు

శివరాంపురం కొండను పరిశీలించిన ఆర్‌డీవో లక్ష్మీ ప్రసన్న

ప్రజాశక్తి-తాళ్లూరు

కొండ పోరంబోకు భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తే కఠిన తప్పవని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న అన్నారు. గురువారం తాళ్లూరు మండలంలోని శివరాంపురం కొండను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది అక్రమంగా కొండను తవ్వుతున్నారని నా దృష్టికి వచ్చిందని, అందులో భాగంగా కొండను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌ఓసి సర్టిఫికెట్లు లేకుండా ఎలాంటి అక్రమాలు చేపట్టినా కేసులు పెడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు కొండలు తవ్వాలంటే మైనింగ్ పర్మిషన్లు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆమె వెంట తహశీల్దార్ సంజీవరావు, దర్శి సీఐ రామారావు, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జున నాగరాజు, డిటి ఇమ్మానియేల్ రాజు, సర్వేయర్ వై.శ్రీనివాసరావు, ఆర్ఐ అనూష పాల్గొన్నారు.



నాగేశ్వరరెడ్డికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ

నాలుగు రోజుల వ్యవధిలో

ఒకే ఇంట్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్



నాగేశ్వర్‌రెడ్డి(ఫైల్)

మొన్న మామ, నేడు అల్లుడు నాలుగు రోజుల వ్యవధిలో గుండెపోటుతో ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన సీఎస్‌పురంలో జరిగింది. సీఎస్ పురానికి చెందిన సీనియర్ నాయకుడు పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి గత సోమవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. ఆయన చిన్నకర్మ కార్యక్రమం ముగిసి ఒక రోజు కూడా గడవక ముందే ఆ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. ఆయన అల్లుడు గూడపు రెడ్డి నాగేశ్వర్ రెడ్డి (52) గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. మృతుడు నాగేశ్వర్ రెడ్డికి భార్య పద్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నివాళులర్పించిన నాయకులు

గుండెపోటుతో మృతి చెందిన నాగేశ్వర్ రెడ్డి పార్థివ దేహానికి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ, సీఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు, టిడిపి నాయకుడు బోయళ్ళ నారాయణరెడ్డి, బొబ్బూరి రమేష్, ఎస్.పీరయ్య నాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, పులిమి ఆదినారాయణ, స్వర్ణ ఏడుకొండలు తదితరులు నాగేశ్వర్ రెడ్డికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

బైకును ఢీకొన్న లారీ.. ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

బైకును లారీ ఢీకొట్టడంతో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని గ్రోత్ సెంటర్లో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం... గాజులపాలెం వద్ద ఓ ఫ్యాక్టరీలో పనిచేసే ముగ్గురు కార్మికులు బైక్ పై గ్రోత్ సెంటర్ నుంచి ఒంగోలు వైపు వస్తుండగా పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి స్పిరిట్ లోడుతో సింగరాయకొండ వెళ్తున్న లారీ బైకును ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న ముగ్గురు గాయపడ్డారు. వారిని ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు తరలించారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి-కొండపి

కొండపి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం అమిత్‌షా వ్యాఖ్యలపై దళిత, ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్‌పై అహంకారపూరితమైన కుల, మత అహంకారంతో చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ప్రజా సంఘాలు ఖండించాయి. అమిత్‌సా పార్లమెంటరీ సభ్యత్వం వెంటనే రద్దు చేయాలని, కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కేజీ మస్తాన్, మాజీ కెవిపిఎస్ జిల్లా నాయకులు మల్లెల కొండయ్య, గడ్డం వందనం, అంగలకుర్తి సూరిబాబు, యేసు పోగు రూబెన్, ఎర్రమల చంద్రశేఖర్, అంగలకుర్తి సుబ్బారావు, ఉప్పుటూరు సుధాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

దొనకొండ: అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవహేళన చేసి మాట్లాడిన మాటలను, చేసిన వ్యాఖ్యాలను వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చిరుపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు దొనకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదన్నారు. కోట్లాదిమంది దళితులు, అణగారిన వర్గాలు, మైనార్టీ ప్రజల ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ మండల అధ్యక్షుడు మేళం సంతోష్‌కుమార్, సీఐటియు మండల అధ్యక్షుడు కుందుర్తి చిన్ననర్సింహులు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, తిరుపతయ్య, మేళం సుధాకర్, చిన్న రోశయ్య, వెంకటేశ్వరరెడ్డి, చిరుపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



దొనకొండలో నిరసన తెలుపుతున్న కెవీపీఎస్ నాయకులు

మద్దిపాడు: రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆయన క్షమాపణ చెప్పాలని సిపిఎం మండల నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఘడియాపూడి కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమిత్ షా హోం మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జగ్గయ్య, అంజయ్య, నాగలక్ష్మి, మహీధర్, అరవింద్, ప్రవీణ్, గంగయ్య పాల్గొన్నారు.

బస్సులో దొరికిన వస్తువుల అప్పగింత

ప్రజాశక్తి- కనిగిరి

బస్సులో దొరికిన వస్తువులను యజమానికి సిబ్బంది అప్పగించారు. ఒంగోలు నుంచి కనిగిరికి ప్రయాణించిన పోలీస్ అధికారి తన పెన్‌డ్రైవ్, తాళాలు బస్సులో పడిపోయాయి. బస్సు గ్యారేజ్‌లోకి వెళుతున్నపుడు విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఎస్.కొండయ్య సీట్ల మధ్యలో ఉన్న ఒక పెన్‌డ్రైవ్, తాళాలను గుర్తించి వాటిని భద్రపరిచి పోలీస్ అధికారికి అప్పగించారు. విలువైన వస్తువులు తిరిగి అప్పగించినందుకు ఆర్టీసీ సేవలు మరువలేనివని డిపో మేనేజర్ సయానా బేగం, హెడ్ కానిస్టేబుల్ కొండయ్యయకు, ఆర్టీసీ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఈవో

పాఠశాలలో డీఈవో తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

జమ్మలపాలెం పాఠశాలలో డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులతో సిలబస్ గురించి, 100 రోజుల ప్రణాళిక గురించి మాట్లాడారు. లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి అందరూ కష్టపడి చదవాలన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక నిర్వహించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీబిఈ సెక్రెటరీ మట్టి శ్రీనివాస్, ఏంఈఓలు ఏం.చెంచు పున్నయ్య, తన్నీరు బాలాజీ, ప్రధానోపాధ్యాయులు కొండపి శ్రీనివాస్ ఉన్నారు.

కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి డిపో మేనేజర్ సయానా బేగం

ప్రజాశక్తి -కనిగిరి

ఆర్టీసీ అమలు చేస్తున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి డిపో మేనేజర్ ఎం.సయానా బేగం గురువారం తెలిపారు. ఏపీ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నడపపడుతున్న కార్గో పార్శిల్ మరియు కొరియర్ సర్వీస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిసెంబర్ 20వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్గో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 80 ముఖ్య పట్టణాల్లో డిపోకి 10 కిలోమీటర్లు విస్తరణలో ఈ డోర్ డెలివరీ సదుపాయం ఉందన్నారు. సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

నీటి వనరులను సంరక్షించాలి

టీడీపీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల



చైర్మన్‌లను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

నీటి వనరులను సంరక్షించాలని టీడీపీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన సాగునీటి వినియోగదారుల సంఘ చైర్మన్లు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, మేడ మహేష్ రెడ్డి, మార్తాలా నారాయణరెడ్డి, ముక్కు పెద్ద తిరుపతిరెడ్డి, మడతల రమణారెడ్డి, మేడబోయిన రమణయ్య, గజ్జల చిన్న తిరుపతిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. నిర్వీర్యమైన సాగు నీటి వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టి వాటికి పూర్వ వైభవం తీసుకుని వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగు నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. వెలిగండ్ల మండలంలో ఎనిమిది నీటి సంఘాలు ఏకగ్రీవంగా అయినట్లు తెలిపారు. వీరు బాధ్యతగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో సభ్యత్వ నమోదులో నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేవలం ఇంద్ర భూపాల్ రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, గజ్జల లక్ష్మణ్ రెడ్డి, సుంకరి కృష్ణయ్య, సంపతి రాజగోపాల్, గుంటక జయరామిరెడ్డి, సానా జైపాల్ రెడ్డి, సానా నారాయణరెడ్డి, కొండ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి



కళ్లజోళ్లతో విద్యార్థులు

రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. గురువారం కొండేపిలోని గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రావూరి తిరుమల, రాధాకృష్ణ మాట్లాడుతూ తమ కుమార్తె వినీల పేరుతో మెమోరియల్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు సుమారు 600కు పైగా కళ్లద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. హైకోర్ట్ లాయర్ పీసపాటి శ్రీనివాస రాజశేఖర్ సహకారంతో కార్యక్రమం చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, చంద్రశేఖర్, గురుకుల్ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, పెట్లూరు పీహెచ్‌సి సూపర్‌వైజర్ లక్ష్మి నరసింహ, ఫౌండేషన్ సభ్యులు గోపి, సాయి, కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

శింగరాయకొండ: శింగరాయకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ఏర్పాటుచేసిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో రెండవ బ్యాచ్ రెండవ రోజు ఎంపీడీవో డి.జయమణి మరియు ఈఓఆర్డి టి.సుధాకరరావు, ఏవో జివి కృష్ణారావు మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టవలసిన పనులను గుర్తించి ప్రభుత్వం, పంచాయతీల జనరల్ ఫండ్ ద్వారా భావి తరాలకు ఉపయోగపడే రీతిలో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మరియు గ్రామాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో తమ తమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. వైద్య, పశుసంవర్ధక శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, తదితర శాఖలపై రిసోర్స్ పర్సన్స్ షేక్ మసూద్ అలీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ బాబు, వ్యవసాయ ఏఈ సుధాకర్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సిహెచ్ సుధాకర్ రావు శిక్షణ తరగతుల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కొండపి: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధి చేయాలని ఎంపీడీవో బి.రామాంజనేయులు తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు గుర్తించి చర్చించడం జరిగిందన్నారు. సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి పాలుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి- రేపల్లె

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలపరిధిలోని పిరట్లాలంక గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గ్రామాలలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాలు పరిష్కరించటమే రెవెన్యూ సదస్సుల యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో కేవలం భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా ప్రజలు ఏ సమస్యలు ఉన్న అర్జీలు అందజేసి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కమతం రమాదేవి, కమతం విజయ కుమారి, మండల ప్రత్యేక అధికారి, విఆర్ఒలు, ఆర్ఐ రాంబాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...



ముండ్లమూరు అర్జీ అందజేస్తున్న నాయకులు



రేపల్లెలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

ముండ్లమూరు : మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో డికె పట్టాలు ఇచ్చిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మండల పరిధిలోని జమ్మలమడక రెవెన్యూపరిధిలోని సర్వేనెంబర్ 294., 296లో 2007లో ప్రభుత్వం మూడో విడత భూ పంపిణీ ద్వారా 64 మంది ఎస్సి,ఎస్టి, బీసీ లబ్ధిదారులకు డీకే పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి రైతులు ఆ భూములు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం : భూ సమస్యల పరిష్కారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసి మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తెలిపారు. మండల పరిధిలోని కొత్త నందాయపాలెంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సాంబశివరావు మాట్లాడుతూ అవగాహన రాహిత్యం వల్ల రెవెన్యూ సదస్సులకు ప్రజల స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. అనంతరం ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుందరమ్మ, సర్పంచి ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, రెవెన్యూ అధికారులు, మాజీ సర్పంచి రావి రాంబాబురెడ్డి, కష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

భట్టిప్రోలు : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులునిర్వహిస్తున్నట్లు తహశీల్దారు ఎం. శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని వెల్లటూరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు భూసమస్యలపై అర్జీలు అందజేసి పరిష్కరించు కోవాలన్నారు. ఈ సందర్భంగా 13 అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు మోటారు పుణ్య శ్రీనివాసరావు, ఎంపిటిసి వాకా వెంకట్ నారాయణ, ఎంపిడిఒ వెంకటరమణ, గ్రామ సర్పంచి బొజ్జ రవి, పంచాయతీ కార్యదర్శి భూషణం, ఎండోమెంట్ ఇఒ అప్పలాచారి పాల్గొన్నారు.

వేమూరు మండలం చంపాడు గ్రామంలో తహశీల్దారు సుశీల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు భూ సమస్యలపై అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాల్సిన బాధ్యత సచివాలయ అధికారులపై ఉందని ఎంపిడిఒ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని నల్లమోతువారిపాలెం, పాతనందయపాలెం, ఎట్రావారిపాలెం, బుద్దాం, దమ్మన్నవారిపాలెం, దుండివారిపాలెం, యాజలి సచివాలయాలను ఎంపిడిఒ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను స్వతరమే పరిష్కరించాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పుకో రాదని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - పంగులూరు



కేక్ కట్ చేస్తున్న ఎంపిడిఒ

స్థానిక వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె.స్వరూప రాణి, ఎపిఎం జ్యోతి ప్రసాద్ సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.చంద్రపాల్ క్రీస్తు బోధనలను తెలియజేశారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప రాణి, ఎపిఒ సంతోషమ్మ, ఎంఇఒ జి. వీరాంజనేయులు, ఎపిఎం జ్యోతి ప్రసాద్, స్త్రీనిధి మేనేజర్ టి. శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వేజెండ్ల మాధవి, పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు, పంచాయతీ సెక్రెటరీ రాంబాబు, సిసిలు సాల్మన్, చంద్రశేఖర్, సురేష్, టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, మురకొండ సుబ్బారావు, పిచ్చిరెడ్డి ,కోమటి ప్రసాద్, కాటా అంజయ్య, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చక్రవరం శివరాజు, గుర్రం ఆదిశేకర్, దాసరి హనుమంతరావు గౌడ్ ,గుదిబండ్ల ఆదిరెడ్డి, చిలుకూరి రామాంజనేయులు, బాచిన చౌదరిబాబు ,ఉన్నం రవి, రావూరి రంగారావు , విఒఎలు తదితరులు పాల్గొన్నారు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి- కర్లపాలెం

ఎరువుల దుకాణాల నిర్వాహకులు తప్పని సరిగా ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని కమిషనరేట్ ఎడిఎ సుదర్శన రాజు హెచ్చరించారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో కమిషనరేట్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు,ఇపిఇఒఎస్ అమ్మకాలను పరిశీలించారు. అనంతరం సుదర్శన్‌రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ సబ్సిడీ పోనే రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. డీలర్లు విక్రయాలు జరిపేటప్పుడే రైతుల వేలిముద్ర తీసుకొని ఇపిఒఎస్ మెషీన్ లో విక్రయాలు వెంటనే జరపకపోవడం వల్ల ఎరువులు తయారీదారులు సమయానికి సబ్సిడీ నగదు జమ కావడం లేదన్నారు. తద్వారా కంపెనీలు ఎరువులను ఇవ్వడానికి సుముఖంగా ఉండటం లేదన్నారు. ఇపిఒఎస్ స్టాక్ ఆధారంగానే మండలాలకు మరియు జిల్లాలకు ఎరువులు పంపిణీ జరుగుతుందన్నారు. ఎరువుల డీలర్లు ఎప్పటికప్పుడు ఇపిఒఎస్ మెషీన్లో స్టాక్, భౌతిక నిల్వలతో సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. స్టాక్ జిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ ఎఒ కమలరాజు, కర్లపాలెంఎఒ సుమంత్ కుమార్ పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ఎదువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

రేపల్లె : దుకాణ దారులు నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేపల్లె సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయ్ బాబు హెచ్చరించారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను కమిషనరేట్ ఎడిఎ సుదర్శన రాజు, ఎఒ కమల్ రాజు, రేపల్లె ఎడిఎ ఆర్ విజయ్ బాబు, బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ టెక్నికల్ అసిస్టెంట్ తిరుమలరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణదారులకు తగు సూచనలు చేశారు. ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల కత్రిమ కొరత సష్టితే చర్యలు తప్పవన్నారు.

భట్టిప్రోలు : ఎరువుల దుకాణాలలో నకిలీ ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషరేట్ ఎడిఎ సుదర్శన్ రాజు హెచ్చరించారు. భట్టిప్రోలులోని శ్రీ తేజ విత్తనాలు, పురుగుమందుల దుకాణంలో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు బిల్లు పుస్తకాలు, సేల్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి నల్లజర్ల ఎఒ కమల రాజు, భట్టిప్రోలు ఎఒ జి.మీరయ్య పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కులు అందజేత

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

సిఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా గురువారం అందేశారు. చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన కొలకలూరి శ్రీలతకు రూ.64,651, కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామానికి చెందిన జన్ను భవానికి రూ. రు. 27,070, భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామానికి చెందిన చిలకా మరియమ్మకు రూ.27,070, పెదలంక గ్రామానికి చెందిన కొల్లూరు ఉమాదేవి రూ. 25,000 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న అశోక్ బాబు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -అమృతలూరు

మండల పరిధిలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన కూచిపూడి తాతయ్య తమ తల్లిదండ్రులు కూచిపూడి వెంకయ్య, రావులమ్మ జ్ఞాపకార్థం స్థానిక సీనియర్ సిటిజన్స్ వద్ధాశ్రమంలో వద్ధులకు గురువారం దుప్పట్ల పంపిణీ చేశారు. వైసిపి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త అశోక్ బాబు చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ వృద్ధులను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు వేములపల్లి శ్రీధర్, జయశ్రీ దంపతులను అభినందించారు. అనంతరం వద్ధులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గడిపాటి శ్రీనివాసరావు, ఎం.సురేష్, దోమా శ్రీహష్ తదితరులు పాల్గొన్నారు

21న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చెరుకుపల్లి



ఈనెల 21న కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వైసిపి రేపల్లె ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గణేష్ మాట్లాడారు. ఈనెల 21న ఉదయం గుల్లపల్లి ఇఎస్ఆర్ నర్సింగ్ హోంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపల్లె రెడ్ క్రాస్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు ఈ పాటికే 150 మంది తమ పేర్లు నమోదు చేయించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరం అనంతరం పార్టీ కార్యాలయం , జాతీయ రహదారి ప్రక్కన మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసే వారు 8897150503,8317528828 సెల్ నెంబర్లను సంప్రదించి తమ పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో రేపల్లె నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని డాక్టర్ గణేష్ కోరారు.

బాలిరెడ్డినగర్‌ని చుట్టుముట్టిన పోలీసులు

- 70 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ - 32 మోటార్ బైక్‌లు స్వాధీనం


కాలనీవాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని పాత శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బాలిరెడ్డినగర్‌ను గురువారం తెల్లవారుజామున పోలీసులు కాలనీని చుట్టుముట్టారు. కార్డెన్ సెర్చ్ పేరుతో 70 మంది పోలీసులు కాలనీని నాలుగు వైపులా దారులను ఆపివేసి.. ప్రతి ఇంటికీ వెళ్లి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా డాగ్ స్క్వాడ్‌ను కూడా రంగంలోకి దించి.. ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. డ్రోన్ కెమెరాతో మొత్తం పరిశీలించారు. ఈ తనిఖీల్లో 32 మోటార్ బైకులు, ఒక ఆటో ఎలాంటి కాగితాలు లేకుండా ఉన్నాయని గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు మొత్తం రంగంలోకి దిగి ప్రతి ఇంటినీ జల్లెడ పట్టారు. ప్రత్యేకంగా గంజాయి విక్రయాలు, బెల్టు షాపులు నిర్వహిస్తున్నారేమోనని ఈ తనిఖీలు ముమ్మరం చేశారు. ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఐ సిహెచ్.హజరత్తయ్య, ఎస్ఐలు బి.మహేంద్ర, వి.నాగమల్లేశ్వరరావు, పులి శివనాగరాజు, ఎం.వెంకటకష్ణయ్య, ఏఎస్ఐ షేక్.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలపై కోపంతో కాదని, పోలీసులు డ్యూటీలో ఇది ఒక భాగమని ఈ సందర్భంగా వివరించారు.

పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ తమీమ్అన్సారియా


మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు స్వచ్ఛ మైన తాగునీటిని అందించేందుకు ఎప్పటి కప్పుడు ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సా రియా ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలను ఆదేశిం చారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో కలెక్టర్, జిల్లా అధికారులతో కలసి డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓపి ఆర్డిలు, ఎపిడిలు, ఎపిఓలతో సమావేశమై గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జనవరి సంక్రాంతి నాటికి జిల్లాలో అన్ని మండలాలలో మంజూరై క్యాటిల్ షెడ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద సరాసరి వేతనం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ బి.చిరంజీవి, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు, ఎపిడి లు, ఎపిఓలు పాల్గొన్నారు.

అసంబద్ధ విధానాలతో

ఉపాధ్యాయులను బలి చెయ్యొద్దు

యుటిఎఫ్ డిమాండ్


నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-బాపట్ల

ఆది నుండి పాఠశాల విద్యా వ్యవస్థలో అధికారులు తీసుకుంటున్న నిర్ణ యాలతో ఉపాధ్యాయులు మానసికంగా తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాస రావు అన్నారు. అసంబద్ధ విధానాలతో ఉపాధ్యాయులను బలి చెయ్యొద్దని పేర్కొన్నారు. గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యం లో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాడు-నేడు పేరుతో అధికారుల వైఖరి వల్ల ఉపాధ్యాయులు ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యారని చెప్పారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వమైనా ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేస్తుందని ఆశించామని, అయితే విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మండల స్థాయిలో తేలిగ్గా జరగాల్సిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు కార్యక్రమాన్ని పెద్ద ప్రహసనంగా జరిపారన్నారు. శిక్షణల పేరుతో రెండు, మూడు జిల్లాల ఉపాధ్యాయులను కలిపి సుదూర ప్రాంతాల్లో రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌గా జరుపుతున్న సందర్భంలో ఉన్న ఇబ్బందులను అధికారుల దష్టికి తీసుకెళ్లినా అధికారుల మొండివైఖరి వల్ల ఇద్దరు ప్రధానోపాధ్యాయులు మరణించారన్నారు. ప్రశ్నాపత్రాలు ఉన్నత పాఠశాలలకు చేర్చండని కోరితే పోలీస్‌స్టేషన్ అని, ఎంఆర్సీ అని గందరగోళం చేస్తున్నారన్నారు. ఏమ్మార్సి నుండి ప్రశ్నాపత్రాలు తీసుకు వస్తుండగా చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, తలపుల పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శెట్టి శిద్దయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. ఈ ఘటనను యుటిఎఫ్ తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రభుత్వం, అధికారులు తమ వైఖరిని మార్చుకొని ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య


బాపట్లలో నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల పార్లమెంటులో అవహేళనగా మాట్లాడిన కేంద్ర హోంమినిస్టర్ అమిత్‌షా తీరును అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. గురువారం బాపట్ల పట్టణంలో అంబేద్కర్ విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడారు. రిజర్వేషన్లు కల్పించి అణగారిన వర్గాలకు ఆశాదీపంగా నిలిచిన అంబేద్కర్‌ను తూలనాడి మాట్లాడటం అమిత్‌షాకు సరికాదన్నారు. బహుజన సమాజ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుదే రాజారావు మాట్లాడుతూ అంటరానితనం నుండి విముక్తి కల్పించి ఉద్యోగాలలో, పదోన్నతులు, రిజర్వేషన్లు కల్పించి ఇష్టమైన మతాన్ని స్వీకరించే హక్కు కల్పించింది అంబేద్కరేనన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించిన హోంమంత్రి అమిత్ షాపై దేశ ద్రోహం, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు జెల్ది శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు దోనపూడి రవి, నవతరం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరిముల్లా, బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం ఏలియా, మేకల ప్రసాద్, జోసెఫ్, గోవతోటి జైపాల్, దగ్గుమళ్ళ శామ్యూల్, సిఐటియు నాయకులు శరత్, తురిమెళ్ళ అమ్మేశ్వరరావు, తమలపాకుల భాస్కరరావు పాల్గొన్నారు.


అద్దంకిలో నిరసన తెలుపుతున్న నాయకులు

అద్దంకిలో నిరసన

అద్దంకి: అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచితమైన వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు అద్దంకిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.

'ఓటర్ల జాబితా' తయారీకి

అధికారులు సంసిద్ధం కావాలి

కలెక్టర్ వెంకటమురళి


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అధికారులు సంసిద్ధం కావాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. యువ ఓటర్ల నమోదుపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాధారణ జనాభాకు ఓటర్ల జాబితా నిష్పత్తిని సరి చూసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో లింగ బేధం పరిశీలించాలని, ఆరోగ్యకరమైన నిష్పత్తి ఉండాలన్నారు. 57,034 మంది యువతీ యువకులు ఓటు హక్కు లేకుండా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన అంశంపై ఆయన ఆరా తీశారు. కళాశాలలు మాత్రమే గాకుండా వివిధ రంగాలలో యువతీ యువకుల ఓటు హక్కుపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ వత్తుల్లో ఉండే వారిని సైతం గుర్తించి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతేడాది ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల వరకు రెండు లక్షల 2,14,267 దరఖాస్తులు అందాయన్నారు. అందులో 1,801 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా మిగిలినవన్నీ పరిష్కరించామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తదుపరి అభ్యంతరాల స్వీకరణ సమయంలో 2,391 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 1,328 దరఖాస్తులు పరిష్కరించగా, 1,063 పెండింగ్ లో ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24వ తేదీలోగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటికీ మత ఓటర్లు 1,116 తొలగించాల్సి ఉందన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడంలో అద్దంకి, పర్చూరు నియోజకవర్గ అధికారుల పనితీరు మెరుగుపడలేదన్నారు. ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ కు సంబంధించిన విధి నిర్వహణలో నిర్లిప్తంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ ఆక్రమణలు, సేకరణపై వచ్చిన నూతన చట్టాన్ని రెవిన్యూ అధికారులు అవపాశం పట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

పథకాల అమలులో

జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అధికారులందరూ ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలకు అవసరమైన పనులకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులన్నీ కూడా టెండర్ల దశ పూర్తి చేసుకొని పనులు ప్రారంభించాలన్నారు. పనులు ప్రారంభించకుండా ఉన్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మాతృమరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఉండకూడదని, ఎక్కడైనా ఉన్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరు చేసిన పనులన్నీ కూడా సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ దేవదత్తు పాల్గొన్నారు.